గౌరవనీయులైన న్యాయమూర్తిశ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ

<u>కుటుంబ న్యాయస్థాన అప్పీలు నెంబరు.196/2015</u>

<u>తీర్పు:</u>

(తీర్పు రాసి వెలువరించిన *వారు గౌరవనీయ న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి)*

అదనపు కుటుంబ న్యాయస్థానం, హైదరాబాద్ ఐ.ఏ.నంబరు.694/2014 (ఓ.పి.నంబరు.1136/2014)లో 21-01-2015 న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కుటుంబ న్యాయస్థానం చట్టంలోని సెక్షన్ 19 కింద ఈ అప్పీలు దాఖలైంది. ప్రతివాదులకు తాత్కాలిక మనోవర్తిని మంజూరు చేయాల్సిందిగా అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్ ను పాక్షికంగా అనుమతిస్తూ అప్పీలుదారు-భర్తను తాత్కాలిక మనోవర్తి కింద ఒకటో ప్రతివాదికి నెలకు రూ.20,000/- చొప్పున ప్రతి నెల, మరియు నెలనెలా రూ.10,000/- చొప్పున రెండో ప్రతివాదికి పిటిషన్ దాఖలైన తేది నుంచి ఓ.పి.లో తీర్పు వెలువడెంత వరకు చెల్లించాల్సిందిగా పైన చెప్పబడిన ఐ.ఏ.నంబరు. 694/2014లో జారీ చేసిన ఉత్తర్వులలో కుటుంబ న్యాయస్థానం ఆదేశించింది.

సౌలభ్యము కోసం, పార్టీలు ఇందులో ఇక మీదట ఓ.పి.లో పేర్కొన్న విధంగా చెప్పబడతారు.

పైనపేర్కొన్న,ఓ.పి.ని ప్రతివాది భార్య మరియు కుమారుడు అయిన

పిటిషనర్లు హిందూ అడాప్షన్స్ అండ్ మెయిన్ టినెన్స్ యాక్ట్,అందులోని భాగమైన సెక్షన్ 151 సి.పి.సి. మరియు సెక్షన్లు 18 మరియు 20 ప్రకారం నెల నెలా ఒకటో పిటిషనరుకు తాత్కాలిక మనోవర్తి కింద రూ.75,000/- మరియు నెలనెలా రెండో పిటిషనరుకు రూ.25,000/- పిటిషన్ దాఖలైన తేది నుంచి ఓ.పి.లో తీర్పు వెలువడేంత వరకూ మంజూరు చేయవలసిందిగా అభ్యర్థిస్తూ దాఖలు చేశారు. ఒకటో పిటిషనర్ కథనం ప్రకారం. తన పెళ్లి ప్రతివాదితో హైదరాబాద్ సుల్తాన్ బజారులోని ఆర్య సమాజంలో 22-05-2005న జరిగింది.

1 వ పిటిషనర్ సికింద్రాబాద్ లోని సెయింట్ యంథోనీస్ బాలికోన్నత పాఠశాలలో మ్యూజిక్ టీచరుగా పని చేసింది. పెళ్లయిన తర్వాత ప్రతివాది కోరిన ప్రకారం తను ఆ ఉద్యోగాన్ని వదులుకుంది.ఆమె ఇంకా ఏమని వివరించిందంటే. ప్రతివాది కాగ్నిజెంట్ టెక్నాలజి సొల్యుషన్స్ లో డైరెక్టరుగా పని చేస్తూ నెలకు రూ.5,00,000/- సంపాదిస్తున్నాడు.ప్రతివాది కూకట్ పల్లిలోని మలేసియన్ టౌన్ షిప్ లో ఒక ప్లాట్ ( నివాస గృహ భాగం) గచ్చిబౌలిలోని యల్ అండ్ టి సెరిన్ కౌంటీలో ఒక ప్లాట్, కూకట్ పల్లిలోని ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్స్ లో ఒక ప్లాట్ మరియు కూకట్ పల్లిలోని మంజీరా మెజెస్టిక్ ఒక ప్లాట్ కొనుగోలు చేశాడు. ఒకటో పిటిషనరుతో కలసి ఉంటున్న రెండో పిటిషనర్ చైతన్య టేక్నో స్కూలులో ప్రవేశం పొందాడని మరియు ప్రతివాది తల్లి కోరిన విధంగా ఒకటో పిటిషనర్ తన కుమారుడితో కలసి ఫిబ్రవరి 2014లో పుట్టింటికి వెళ్లి పోయింది. అప్పటి నుంచి ఆమె వేరుగా వుంటోంది. ఒకటో పిటిషనరుకు పోషణ మరియు సాధారణ ఖర్చుల నిమిత్తం నెలకు రూ.25,000/- అవసరమవుతాయి. ఆమె కుమారుడైన రెండో పిటిషనర్ పోషణకు నెలకురూ.50,000/-అవసరమని, ఎందుకంటే, ఆమె కుమారుడుకు చెల్లించాల్సిన స్కూల్ ఫీజు ఏటా రూ.50,000 ( యాభై వేల

రూపాయలు) పిటిషనర్ ప్రత్యేకంగా వివరించిన విషయం ఏమిటంటే తన జీవికకు ఎలాంటి ఆదాయము లేదని మరియు తనకున్న 2.5 తులాల బంగారు నగలను తాను కుమారుడి పోషణ నిమిత్తం అమ్మేసింది.

ప్రతివాది– భర్త కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశాడు. అందులో పిటిషనర్ వెల్లడించిన అంశాలను నిరాకరించడం తప్ప తన జీత భత్యాలను ప్రతివాది వెల్లడించలేదు. ఒకటో పిటిషనర్ ఇండో–అమెరికన్ స్కూలు లో మ్యూజిక్ టీచర్ గా పని చేస్తోందని, జీతం లభిస్తోందని తెలిపాడు.

ఇరు వర్గాల వివాదాల నేపథ్యంలో కుటుంబ న్యాయస్థానం పైన చెప్పబడినట్లుగా సవాలు చేయబడిన ఉత్తర్వులను వెలువరించింది.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ప్రస్తుత ఒకటో ప్రతివాదికి సంపద శక్తి ఉన్నప్పటికి దిగువ కోర్టు మనోవర్తిని ఉత్తర్వు చేసిందని వివరించాడు. పైగా దిగువ కోర్టు ఉత్తర్వు చేసిన తాత్కాలిక మనోవర్తి అధికతరమని నివేదించాడు.

అందుకు భిన్నంగా, ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ అప్పీలుదారు కాగ్నిజెంట్ టెక్నాలజి సొల్యూషన్స్ లో పని చేస్తున్నాడని మరియు తను ఒకటో ప్రతివాది చెబుతున్నట్లుగా నెలకు రూ.5,00,000/– జీతం పొందడంలేదని చెప్పడమే తప్ప అందుకు తను రూ.5,00,000/– కన్నా తక్కువ జీత భత్యాలను పొందుతున్నట్లుగా అప్పీలుదారు ఒక ఆధారమూ చూపలేదు.

ఇక్కడ సవాలు చేయబడిన విషయం ప్రధాన ఓ.పి.లో తీర్పు వెలువడేంత వరకు మంజూరు చేసిన తాత్కాలిక మనోవర్తి ఉత్తర్వులు మాత్రమే అయితే రెండో

పిటిషనరుకి నాణ్యమైన విద్యాకోసం హైదరాబాద్ లోని ప్రముఖ స్కూలు లో ప్రవేశం కల్పించారన్నది నిర్వివాదం. పిటిషనర్ల నిర్దిష్టమైన కేసు ఏమిటంటే రెండో పిటిషనర్ సంవత్సరానికి చెల్లించాల్సిన స్కూల్ ఫీజు సుమారుగా రూ.50,000/– .ప్రతివాది సుమారుగా నెలకు రూ.5,00,000/– జీత భత్యాలకు పొందుతున్నాడని పిటిషనర్లు నిర్ధిష్టంగా చెబుతున్నప్పటికి, దాన్ని ఖండించడం తప్ప, ఆ విషయంపై ప్రతివాది స్పష్టత ఇవ్వలేదు.ఇంతే కాదు, అతను ఒకటో పిటిషనర్ పొందుతున్న జీతం వివరాలు కూడా ఏమి ఇవ్వలేదు.

కోర్టు ముందున్న రికార్డుల్లో వాస్తవాల ఆధారంగా దిగువ కోర్టు ఇచ్చిన తాత్కాలిక మనోవర్తి ఉత్తర్వులు సహేతుకమైనవిగా మేము భావిస్తున్నాము. ఒకటో పిటిషనర్ ఉద్యోగం చేస్తోందన్న ప్రతివాది చేసిన ఇతర అభియోగం విషయాన్ని కొస్తే, మా అభిప్రాయం ప్రకారం అది ప్రధానమైన ఓ.పి. తుది విచారణలో నిర్ధారించాల్సిన అంశం. అయినా, ఓ.పి.నంబరు.1136/2014 విచారణను సాధ్యమైనంత త్వరగా ప్రాధాన్యత క్రమంలో ఈ ఉత్తర్వుల కాపీ అందిన నాటి నుంచి ఆరు నెలల్లో పరిష్కరించాల్సిందిగా కుటుంబ న్యాయస్థాన్ని ఆదేశించడం సముచితమని మేము భావిస్తున్నాము.

పైన ఆదేశించిన ప్రకారం, కుటుంబ న్యాయస్థానం అప్పీలు పరిష్కరించడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

ఇతర పిటిషన్లు ఏవైనా ఈ అప్పీలు లో పెండింగ్ లో ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

15 జూలై,2015

న్యాయమూర్తి ఎ. శంకర్ నారాయ